IIT Hyderabad makes another leap in QS Asia rankings, reaches 251

Highlights:

- *19-place rise: IITH improves from 270th in the previous edition to 251st in the QS Asia University Rankings 2027.*

IIT Hyderabad, November 3, 2026: Hyderabad, November 3: Indian Institute of Technology Hyderabad (IITH) has moved up 19 places in the QS World University Rankings: Asia 2027, reaching 251st position from 270th in the previous edition. The rise marks another step in the institute's recent progress in the regional rankings. IITH's performance was particularly strong in research productivity and faculty qualifications. The institute also improved its standing among academics and employers.

The share of institutions surpassed by IITH increased from 82.5% to 85.5% in the latest edition. The rankings offer one measure of the work underway at IITH to strengthen its research and teaching ecosystem. The institute has been placing emphasis on technology-led education, deep-tech research and innovation, while encouraging faculty and students to develop ideas into intellectual property and practical solutions. Its broader research activity spans emerging technologies and interdisciplinary areas, with innovation supported across the campus community.

Prof. B S Murty, Director of IIT Hyderabad shared; "This improvement reflects the sustained work of our faculty, students, researchers and staff. At IITH, we are building an environment where strong fundamentals in education and research connect with technology, deep-tech innovation and real-world problem-solving. We will continue to encourage our students and faculty to pursue ambitious ideas and translate them into meaningful contributions."

The QS Asia University Rankings assess institutions through indicators including academic and employer reputation, research productivity and impact, faculty resources and international engagement. IITH's 2027 results show gains in research productivity, faculty qualifications and reputation, contributing to its improved overall position.

About QS Asia University Rankings

The QS Asia University Rankings, published annually by Quacquarelli Symonds (QS), evaluate leading higher education institutions across Asia based on indicators such as Academic Reputation, Employer Reputation, Faculty-Student Ratio, Research Output, International Collaboration, and Staff Qualifications. Recognized globally as one of the most comprehensive regional assessments, the QS Asia Rankings highlight universities that are driving academic excellence, research impact, and international engagement within the region. These rankings serve as a benchmark for students, educators, and policymakers to understand how Asian universities contribute to global education and innovation.

About IIT Hyderabad:

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Startups in a short span of 18 years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7th among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6th in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588th and 251st in the QS World University and Asian University Rankings 2027, respectively. IITH has recorded a major leap in the QS World University Rankings by Subject 2026, entering the global

Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. Among Stanford/Elsevier Global Top 2% Scientists of 2026, 17 and 23 faculty members of IITH are listed in the career-based and single year-based lists, respectively. We has been striving for excellence with a vision of "Inventing & Innovating in Technology for Humanity (IITH)," guided by our newly adopted Sanskrit Motto, "नवोन्मेषेण देशनिर्माणम्" (Nation Building through Innovation).

With 355+ full-time Faculty, 350+ non-teaching Staff and 6110+ Students (PG + PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5980+ R&D Projects worth of Rs. 1880+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 14,580+ Publications, 3,04,270+ Citations, 168 h-index, 850+ Patents, 450+ granted patents (250 Patents in 2025, i.e., almost a patent on every working day in 2025), and 300+ Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: Next-Generation Telecommunications, Autonomous Navigation, Robotics & Intelligent Systems, Semiconductors & Devices, Additive Manufacturing, Advanced Materials & Critical Minerals, Materials characterisation, Catalysis, Healthcare, Energy, Sustainability, Climate Change, Smart Mobility, EV technology, Quantum technologies, Nuclear Energy, Computational Engineering, Design, AR/VR, Waste management, and Rural development.

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

QS ఆసియా ర్యాంకింగ్స్‌లో మరో ముందడుగు వేసిన ఐఐటీ హైదరాబాద్ – **251**వ స్థానానికి చేరిక

ముఖ్యాంశాలు:

● 19 స్థానాలు మెరుగుదల: QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో ఐఐటీ హైదరాబాద్ గత ఏడాది 270వ స్థానం నుంచి 251వ స్థానానికి ఎగబాకింది.

ఐఐటీ హైదరాబాద్, నవంబర్ 3, 2026: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IITH) QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్: ఆసియా 2027లో 19 స్థానాలు మెరుగుపరుచుకుని 251వ స్థానాన్ని సాధించింది. గత ఏడాది 270వ స్థానంలో ఉన్న ఐఐటీ హైదరాబాద్ ఈ ఏడాది మరింత మెరుగైన ర్యాంకును సాధించడం ద్వారా ఆసియా స్థాయిలో తన విద్యా, పరిశోధనా ప్రతిభను మరోసారి చాటుకుంది. ముఖ్యంగా పరిశోధనా ఉత్పాదకత, అధ్యాపకుల విద్యార్హతల విషయంలో సంస్థ అత్యుత్తమ పనితీరును కనబరిచింది. విద్యావేత్తలు, ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థల దృష్టిలోనూ ఐఐటీ హైదరాబాద్ ప్రతిష్ఠ మరింత మెరుగుపడింది.

తాజా ర్యాంకింగ్స్‌లో ఐఐటీ హైదరాబాద్ అధిగమించిన విద్యాసంస్థల శాతం 82.5 నుంచి 85.5 శాతానికి పెరిగింది. విద్యా, పరిశోధనా వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు సంస్థ చేస్తున్న నిరంతర కృషికి ఈ ర్యాంకింగ్స్ ఒక సూచికగా నిలుస్తున్నాయి. సాంకేతికత ఆధారిత విద్య, డీప్‌టెక్ పరిశోధనలు, ఆవిష్కరణలకు ఐఐటీ హైదరాబాద్ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. అధ్యాపకులు, విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను మేధో సంపత్తిగా, సమాజానికి ఉపయోగపడే ఆచరణాత్మక పరిష్కారాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రోత్సహిస్తోంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలతో పాటు వివిధ విభాగాల సమన్వయంతో చేపట్టే పరిశోధనలను సంస్థ విస్తృతంగా ప్రోత్సహిస్తోంది.

ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, ‘‘ఈ ర్యాంకింగ్స్‌లో సాధించిన పురోగతి మా అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు, సిబ్బంది నిరంతర కృషికి నిదర్శనం. ఐఐటీ హైదరాబాద్‌లో విద్య, పరిశోధనలలో బలమైన పునాదులను సాంకేతికత, డీప్‌టెక్ ఆవిష్కరణలు, వాస్తవ ప్రపంచ సమస్యల పరిష్కారాలతో అనుసంధానించే వాతావరణాన్ని నిర్మిస్తున్నాం. మా విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నత లక్ష్యాలతో వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేసి, వాటిని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మలిచేలా నిరంతరం ప్రోత్సహిస్తాం’’ అని తెలిపారు.

QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో విద్యాసంస్థలను అకడమిక్ ప్రతిష్ఠ, ఉద్యోగదాతల అభిప్రాయాలు, పరిశోధనా ఉత్పాదకత, పరిశోధనల ప్రభావం, అధ్యాపక వనరులు, అంతర్జాతీయ భాగస్వామ్యం వంటి పలు సూచికల ఆధారంగా అంచనా వేస్తారు. 2027 ర్యాంకింగ్స్‌లో ఐఐటీ హైదరాబాద్ పరిశోధనా ఉత్పాదకత, అధ్యాపకుల అర్హతలు, అకడమిక్ ప్రతిష్ఠ వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా మొత్తం ర్యాంకును పెంచుకుంది.

QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ గురించి**:**
క్వాక్వరెల్లీ సైమండ్స్ (QS) సంస్థ ప్రతి సంవత్సరం QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌ను విడుదల చేస్తుంది. ఆసియాలోని ప్రముఖ ఉన్నత విద్యాసంస్థలను అకడమిక్ ప్రతిష్ఠ, ఉద్యోగదాతల ప్రతిష్ఠ, అధ్యాపకులు–విద్యార్థుల నిష్పత్తి, పరిశోధనా ఫలితాలు, అంతర్జాతీయ సహకారం, అధ్యాపకుల అర్హతలు వంటి సూచికల ఆధారంగా మూల్యాంకనం చేస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సమగ్ర ప్రాంతీయ ర్యాంకింగ్ వ్యవస్థల్లో ఒకటైన QS ఆసియా ర్యాంకింగ్స్, విద్యా నైపుణ్యం, పరిశోధనల ప్రభావం, అంతర్జాతీయ భాగస్వామ్యంలో విశేష కృషి చేస్తున్న విశ్వవిద్యాలయాలను గుర్తిస్తుంది. ఆసియా విశ్వవిద్యాలయాలు ప్రపంచ విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాలకు అందిస్తున్న సేవలను అర్థం చేసుకునేందుకు విద్యార్థులు, అధ్యాపకులు, విధాన నిర్ణేతలకు ఈ ర్యాంకింగ్స్ ఒక ముఖ్యమైన ప్రమాణంగా ఉపయోగపడతాయి.

ఐఐటీ హైదరాబాద్ గురించి
2008లో స్థాపించబడిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IITH), కేవలం 18 సంవత్సరాల వ్యవధిలోనే విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, స్టార్టప్‌ల రంగాల్లో విశేష ప్రగతి సాధించింది.

నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025) ప్రకారం, ఐఐటీ హైదరాబాద్ ఇంజినీరింగ్ విద్యాసంస్థల విభాగంలో 7వ స్థానాన్ని, ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానాన్ని సాధించింది. ఈ ఏడాది ఒక ప్రథమ తరం ఐఐటీని అధిగమించడం విశేషం. NIRF ర్యాంకింగ్స్ ప్రారంభమైనప్పటి నుంచి ఐఐటీ హైదరాబాద్ దేశంలోని అత్యుత్తమ 10 ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో తన స్థానాన్ని నిలబెట్టుకుంటోంది.

QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో ఐఐటీ హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా 588వ స్థానంలో, QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో 251వ స్థానంలో నిలిచింది. అదేవిధంగా QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్ 2026లో ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగంలో ప్రపంచంలోని అత్యుత్తమ 400 విద్యాసంస్థల్లో స్థానం సంపాదించి 395వ ర్యాంకును సాధించింది. 2025లో 501–550 ర్యాంకుల శ్రేణిలో ఉన్న సంస్థ ఈ ఏడాది గణనీయమైన పురోగతిని నమోదు చేసింది.

స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ విడుదల చేసిన 2026 ప్రపంచ అత్యుత్తమ 2% శాస్త్రవేత్తల జాబితాలో ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన 17 మంది అధ్యాపకులు కెరీర్ ఆధారిత జాబితాలో, 23 మంది అధ్యాపకులు ఒక సంవత్సరపు పరిశోధనా పనితీరు ఆధారిత జాబితాలో చోటు సంపాదించారు.

“Inventing & Innovating in Technology for Humanity (IITH)” (మానవాళి సంక్షేమం కోసం సాంకేతిక ఆవిష్కరణలు) అనే దార్శనిక లక్ష్యంతో, నూతనంగా స్వీకరించిన “नवोन्मेषेण देशनिर्माणम्” (ఆవిష్కరణల ద్వారా దేశ నిర్మాణం) అనే సంస్కృత నినాదం స్ఫూర్తితో సంస్థ అత్యుత్తమ ప్రమాణాల సాధనకు కృషి చేస్తోంది.

ప్రస్తుతం ఐఐటీ హైదరాబాద్‌లో 355 మందికి పైగా పూర్తిస్థాయి అధ్యాపకులు, 350 మందికి పైగా బోధనేతర సిబ్బంది, 6,110 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వీరిలో సుమారు 60 శాతం మంది పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు కావడం సంస్థ పరిశోధనలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది.

ఇప్పటివరకు సంస్థ రూ.1,880 కోట్లకు పైగా విలువైన 5,980కి పైగా పరిశోధన, అభివృద్ధి (R&D) ప్రాజెక్టులను చేపట్టింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలోనే రూ.245 కోట్లకు పైగా పరిశోధనా నిధులను సమీకరించింది. ఐఐటీ హైదరాబాద్ ఇప్పటివరకు 14,580కి పైగా పరిశోధనా ప్రచురణలు, 3,04,270కి పైగా సైటేషన్లు, 168 హెచ్-ఇండెక్స్‌ను నమోదు చేసింది. సంస్థకు 850కి పైగా పేటెంట్లు ఉండగా, వాటిలో 450కి పైగా పేటెంట్లు మంజూరయ్యాయి. 2025 సంవత్సరంలోనే 250 పేటెంట్లు సాధించడం విశేషం. అంటే దాదాపు ప్రతి పనిదినానికి ఒక పేటెంట్ సాధించిన ఘనతను సంస్థ నమోదు చేసింది. అలాగే ఐఐటీ హైదరాబాద్‌లో 300కి పైగా స్టార్టప్‌లు ఏర్పాటయ్యాయి. ఇవి 1,100కి పైగా ఉద్యోగ అవకాశాలను సృష్టించడంతో పాటు రూ.1,500 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించాయి.

ఐఐటీ హైదరాబాద్ ప్రధాన పరిశోధనా రంగాల్లో తదుపరి తరం టెలికమ్యూనికేషన్స్, అటానమస్ నావిగేషన్, రోబోటిక్స్ అండ్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్, సెమీకండక్టర్లు, పరికరాల అభివృద్ధి, అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్, అధునాతన పదార్థాలు, కీలక ఖనిజాలు, పదార్థాల లక్షణ విశ్లేషణ, ఉత్ప్రేరక శాస్త్రం, ఆరోగ్య సంరక్షణ, ఇంధనం, సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పులు, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహన సాంకేతికత, క్వాంటం టెక్నాలజీలు, అణుశక్తి, కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ/వర్చువల్ రియాలిటీ (AR/VR), వ్యర్థాల నిర్వహణ, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలు ఉన్నాయి.

మరిన్ని వివరాలకు:
ఐఐటీ హైదరాబాద్ తాజా సమాచారం కోసం మా సామాజిక మాధ్యమాలను అనుసరించండి:
ఇన్‌స్టాగ్రామ్ | లింక్డ్‌ఇన్ | ట్విట్టర్ (X) | ఫేస్‌బుక్ | యూట్యూబ్
మరిన్ని వివరాలకు: https://www.iith.ac.in/
ఐఐటీ హైదరాబాద్ పత్రికా ప్రకటనలు: https://pr.iith.ac.in/press-release
సంప్రదించండి: 8331036099
ఈమెయిల్: pro@iith.ac.in